



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 18 నవంబర్ 2025


## తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూములు

# ఇప్పుడు ఎలా బతకాలంటారు

### అసైన్డ్ భూములను పరిశ్రమల పేరుతో స్వాధీనపరిచే

### ప్రభుత్వ నిర్ణయంపై ముని దేవుని పల్లి రైతుల ఆవేదన



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని ముని దేవుని పల్లి గ్రామ శివారు సర్వే నంబర్ 92లోని అసైన్డ్ భూములు రైతుల జీవితాల్లో మళ్లీ కలకలం రేపుతున్నాయి. ఇందిరమ్మ కాలంలో భూమిలేని నిరుపేదలకు జీవనాధారంగా ఇచ్చిన 293 ఎకరాల 17 గుంటల భూమి, ఇప్పుడు ప్రభుత్వం పరిశ్రమల పేరిట స్వాధీనం చేసుకునేందుకు టీజీఐఐసీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసింది. సోమవారం భూ సర్వే కోసం వచ్చిన రెవెన్యూ అధికారుల వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు."భూములు ఇచ్చి మమ్మల్ని బ్రతికనిచ్చింది ప్రభుత్వం%ె% ఇప్పుడు అదే ప్రభుత్వం మళ్లీ ఆ నేలనే తీసుకుంటే మేము ఎలా బతకాలి?" అని రైతులు ప్రశ్నించారు.తాతల కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవనాధారంగా ఉన్న ఈ భూమిని కోల్పోతే తమ కుటుంబాల మనుగడే ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేశారు.

రైతుల డిమాండ్లు

తప్పనిసరి అయితే చట్టప్రకారం మార్కెట్ విలువ మేర నష్టపరిహారం

మిగతా 2 లో..

## ఏక్తా ర్యాలీని ప్రారంభించిన

# మెదక్ ఎంపీ

- వికసిత దేశంగా తీర్చిదిద్దేందుకు....
- యువత ముందుకు రావాలి......
- దేశ సమైక్యతను భంగం చేస్తే ....
- భవిష్యత్తులో తగిన శిక్ష తప్పదు....
- దేశ ప్రజలు సంఘటితంగా ముందుకు రావాలి...
- ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు..
- దృఢ సంకల్పానికి నిదర్శనం సర్దార్ పటేల్...
- ఐక్యతా కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు...
- విద్యార్థులచే జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ....




**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని సోమవారం రోజున జిల్లా కేంద్రంలో ఎక్తా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్

మిగతా 2 లో..

## కరాటే మాస్టర్లు ఎప్పటికప్పుడు

# నూతన శిక్షణలో ఉండాలి..

- పేరుకు సర్టిఫికెట్ బ్లాక్ బెల్ట్ ఉంటే సీనియర్ కాదు...
- నిత్యం శిక్షణలో ఉండే వారే సీనియర్ మాస్టర్లు...
- యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు...
- కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్...






**దుబ్బాక మేజర్ న్యూస్:...**

సిద్ధిపేట జిల్లాలో కలిగిన కరాటే మాస్టర్ల నియామక విషయంలో యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.దుబ్బాక మండల కేంద్రంలో కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తన పై శిక ఎల్లగౌడ్ అనే సీనియర్ కరాటే మాస్టర్ డి వై ఎస్ ఓ నియామకాలు సరిగానే జరిగాయాని చెప్పడం విడ ్డరంగా ఉన్నదన్నారు. గత పది సంవత్సరాలలో ఎక్కడ కూడా పి ఎమ్ శ్రీ స్కూల్లో చెప్పని

మిగతా 2 లో..

## ప్రజావాణి కార్యక్రమంలో ముగ్గురు లబ్ధిదారులకు

# ఉపకరణాల అందజేత

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సమీక్షించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాల మేరకు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి వెంటనే చర్యలు చేపట్టి ముగ్గురు లబ్ధిదారులకు అవసరమైన ఉపకరణాలను అందజేశారు.ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలను దీర్ఘకాలం వేచి చూడకుండా వేగంగా అందించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అభ్యర్థనను కేసు వారీగా పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి, అవసరానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం, అత్యంత ప్రాధాన్యత గా ఉన్నదని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి తెలిపారు.తక్షణ స్పందన పై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, నశాముక్త భారత్ అభియాన్ జిల్లా స్థాయిలో ప్రత్యేక



మిగతా 2 లో..

# ఏక్తా ర్యాలీని ప్రారంభించిన మెదక్ ఎంపీ









(మొదటి పేజీ తరువాయి..)

కళాశాల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సాగిన ర్యాలీని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతదేశ తొలి ఉప ప్రధాని , హెూం మంత్రి అయిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమగ్రత , ఐక్యత కోసం అహర్నిశలు పనిచేశారని అన్నారు. స్వాతంత్ర్యం సమయానికి భారత్‌లో 565 కు పైగా సంస్థానాలు ఉన్నప్పటికీ, అవన్నీ ఒకే దేశంగా నిలవాలని సర్దార్ పటేల్ పిలుపునిచ్చారని నుండి తెలిపారు. హైదరాబాద్, జమ్ము%-%కాశ్మీర్ వంటి కొన్ని రాజ్యాలు స్వతంత్ర్య దేశాలుగా కొనసాగాలని ప్రయత్నించినప్పటికీ, నిజాం నవాబు పై ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ పై భారత్ చేపట్టిన యుద్ధం అనంతరం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తరువాత హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 15న అధికారికంగా భారతదేశంలో విలీనమైందని గుర్తుచేశారు. ఈ సందర్బంగా భారత ప్రభుత్వం సర్దార్ పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు.దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రలు దేశ సమగ్రతకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొంటూ, దేశం ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ గా ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలవాలని, భారతదేశాన్ని 2047 నాటికి వికసిత దేశంగా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థులకు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. దేశ స్వాతంత్ర్యం, ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చే పనిని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. దేశ సమైక్యతను భంగం చేసే ఎవరికైనా భవిష్యత్తులో తగిన శిక్ష తప్పదని స్పష్టం చేశారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, దేశ ప్రజలు సంఘటితంగా ముందుకు సాగి 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన మార్గనిర్దేశకంగా నిలబెట్టాలని ఎంపి పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్య క్రమాలను వీక్షించి, ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యాలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, క్రీడల అధికారి వెంకటనర్సయ్య, యువజన అధికారి రంజిత్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్, ఎంఇఓలు, మై భారత్ కన్వీనర్లు, ప్రభుత్వప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూములు ఇప్పుడు ఎలా బతకాలంటారు

(మొదటి పేజీ తరువాయి..)

ఇవ్వాలి కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి గ్రామానికి హాని కలిగించే కెమికల్/కాలుష్య పరిశ్రమలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయకూడదు పరిశ్రమల ప్రాతిపదిక, కాలుష్య ప్రమాణాలు, ప్రజల భద్రతపై వ్రాతపూర్వక హామీ ఇవ్వాలి "ఎలాంటి పరిశ్రమలు పెడతారు? కాలుష్య పరిశ్రమలైతే మా గ్రామమే కాదు మా జీవనమే ప్రమాదం. మాకు స్పష్టమైన హామీ లేకుండా ఏ అంగుళం భూమి ఇవ్వము" అని రైతులు అధికారులు ఎదుట స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామచంద్రయ్య, మాజీ ఉపసర్పంచులు విట్టల్ రెడ్డి మల్లారెడ్డి, కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ లు మనోహర్ రెడ్డి, మల్లేశం, రైతులు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కరాటే మాస్టర్లు ఎప్పటికప్పుడు నూతన శిక్షణలో ఉండాలి..

(మొదటి పేజీ తరువాయి..)

కొత్తగా వచ్చి ఎలాంటి అనుభవం లేకుండా కరాటే క్లాసులు చెబుతా అనడం ఆశ్చర్యంగా ఉంది.గతంలో లచ్చపేట ఆదర్శ పాఠశాలలో హెచ్ బి టి గా టీచింగ్ చేసి సరిగా విధులు నిర్వహించలేదని తొలగించరాణి ఆరోపణలు ఉన్నాయి? ఇప్పుడు మళ్ళీ కొత్తగా సీనియర్ కరాటే మాస్టర్ ను అంటూ ఈ రంగంలోకి వచ్చావ్? "పేరుకు సర్టిఫికెట్ బ్లాక్ బెల్ట్ ఉంటే సీనియర్ కాదు. నిత్యం శిక్షణలో ఉండే వారే సీనియర్ మాస్టర్లు.విద్యార్థులకు భద్రంగా ఉన్న మార్గదర్శకత్వం కావాలి. డి వై ఎస్ ఓ అధికారిని షరతులు పాటించకుండానే సర్టిఫికెట్ ఉన్న వారే వీరి నియామకానికి సంస్థలు ప్రయత్నించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బపడే అవకాశం ఉందని అన్నారు.ఈ సందర్బంగాకేవలం బెల్ట్ లేదా సర్టిఫికెట్ వల్లే సీనియర్ మాస్టరుగా గుర్తించకూడదు. రియల్ గానే విద్యార్థులకు క్రమశిక్షణ నైపుణ్యం కల్పించడంలో క్రియాశీలంగా ఉండేవారే సీనియర్ మాస్టర్లు.గత పదేళ్లలో సమగ్ర శిక్షలో కరాటే క్లాసులు చేపట్టని కొందరు కూడా ఇప్పుడు తమను తాము సీనియర్ మాస్టర్స్ అంటూ ప్రెస్ మీట్లిస్తుండటం సరికాదని వివరించారు.డి వై ఎస్ ఓ అధికారిని అనుమతించగానే అవకాశం వస్తుందని భావించి కేవలం సర్టిఫికెట్ ఆధారంగా నియామకం చేయడం వల్ల విద్యార్థులకి నష్టమని చెప్పారు.కరాటే మాస్టర్లు ఎప్పటికప్పుడు నూతన శిక్షణలో ఉండాలన్నారు.ఎప్పుడూ నిత్య విద్యార్థిగా అభివృద్ధి చెందాలి.ముఖ్యంగా మాస్టర్లను ఎంపిక చేసే ముందు డెమో క్లాస్‌లు నిర్వహించి వారి నైపుణ్యాన్ని పరీక్షించాక నియామకం చేయాలని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థుల భద్రత భవిష్యత్తు కోసం అవాంఛనీయ నియామకాలను నివారించేందుకు విద్యా విభాగం ఏజెన్సీలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కరాటే మాస్టర్ల నిజమైన క్వాలిఫికేషన్ నిర్ధారించేందుకు డెమో క్లాస్‌లు నిర్వహించడమే మేలని అభిప్రాయపడుతున్నామని అన్నారు.రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పోర్ట్స్ హబ్ గా ముందుకు పోయేట్టుగా కృషి చేస్తామన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ముగ్గురు లబ్ధిదారులకు ఉపకరణాల అందజేత

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాలను చేపడుతోంది. దాని భాగంగా తేది :18-11-2025 మంగళ వారం, సంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో "సే నోటు డ్రగ్స్' ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి తెలిపారు.యువతలో మత్తు పదార్థాల మానసిక, శారీరక హానికారక ప్రభావాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిజ్ఞను చేపట్టినట్లు పేర్కొన్నారు.విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచేలా మార్గనిర్దేశం చేయాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారం, మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం జిల్లా పరిపాలన తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు.






# రసాయన శాస్త్రంలో నీరజ వడగంకు పీహెచ్డీ

**పటాన్ చెరు మేజర్ న్యూస్..**

.హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నీరజ వడగం డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'లిక్విడ్ క్రోమాటోగ్రఫీని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫారమ్ లలో చిరల్ మలినాలను వేరు చేయడం, పరిమాణాత్మక అంచనా వేయడం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నీరజ పరిశోధన ఔషధ విశ్లేషణాత్మక శాస్త్రానికి విలువైన సహకారాన్ని అందిస్తోంది. ఆమె కీలక ఔషధాలలో చిరల్ మలినాల యొక్క స్టీరియో-సెలెక్టివ్ విభజన, పరిమాణీకరణ కోసం బలమైన, స్థిరత్వాన్ని సూచించే క్రోమాటోగ్రఫీ పద్ధతులను అభివృద్ధి చేశారు. ఇది ఔషధ సూత్రీకరణలలో మెరుగైన నాణ్యత, భద్రతను నిర్ధారిస్తుంది. డాక్టర్ నీరజ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# వృద్ధుల ఘోష పిల్లలే ఇంటి నుంచి వెళ్లగొట్టారు



**సంగారెడ్డి, నవంబర్ 17: మేజర్ న్యూస్.**

వృద్ధాప్యంలో పిల్లలపై ఆధారపడి జీవనం గడపాలనుకున్న దంపతులకు మానసిక కుదుపు కలిగించే ఘటన సంగారెడ్డి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. కంది గ్రామానికి చెందిన సక్కుబాయి రామచంద్రారెడ్డి దంపతులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్యను ఆశ్రయించి కన్నీటి విన్నపం చేశారు. వృద్ధ దంపతుల వేదన హృదయాలను కదిలించింది. "మా భూమి అమ్మి వచ్చిన డబ్బంతా ముగ్గురు కొడుకులకే ఇచ్చాం. ఇప్పుడు మమ్మల్ని పట్టించుకోవడం లేదు. ఇంటి నుంచి వెళ్లగొట్టేశారు " అని వృద్ధులు విలపించారు. నడవడానికి కూడా శక్తి తగ్గి, ఆశ్రయం లేక వీధుల్లోనే రోజులు గడుపుతున్నామని బాధపై బాధ వ్యక్తం చేశారు. పిల్లల నిర్లక్ష్యంపై కన్నీటి ఫిర్యాదుపిల్లల భవిష్యత్ కోసం సొంత భూమిని అమ్మి వచ్చిన అన్ని రూపాయలూ వారికే ఇచ్చామని దంపతులు చెప్పారు. అయితే ఇప్పుడు వారిని తిరస్కరించి, ఇంటిలోకి అడుగుపెట్టనివ్వకుండా బయటకు తరిమేశారని ఆరోపించారు.

# నందారం ఇంటింటి ఆనందం...

## అయ్యప్ప మహా పడిపూజ వైభవం...

## అయ్యప్ప మహా పడిపూజతో నందారం గృహం పుణ్యక్షేత్ర వాతావరణం...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పట్టణ పరిధిలోని బీరంగూడ మల్లికార్జున హిల్స్ లో సోమవారం నందారం రమేష్ గౌడ్, నరసింహా గౌడ్, కన్నె స్వామి భరత్ గౌడ్, సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో 14వ అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు..కుటుంబ సభ్యులు ఆప్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. వేద పండితుల నినాదాలు, మంత్రోచ్ఛరణలతో ఇంటి అంత ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వామికి ప్రత్యేకంగా అలంకరణలు ఏర్పాటు చేశాము, మహా పడిపూజ భక్తి వాతావరణంలో నిర్వహించాము అని తెలిపారు. వేద పండితులు మంత్రచరణలతో పూజ స్థలం పవిత్రతతో నిండిపోయిందని అన్నారు. అయ్యప్ప మాలదారులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శరణం అయ్యప్ప నాదంతో ప్రాంగణాన్ని మార్మోగించారు. పూజలు భాగంగా అయ్యప్ప హారతి మహా దీపారాధన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అని అన్నారు. భక్తుల స్వామికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి సత్యవ్రత దీక్షతో పూజలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. భజనలు స్తోత్రాలు శరణు ఘోషలతో ఆధ్యాత్మికత కొత్త స్థాయికి చేరిందని తెలిపారు. పూజ అనంతరం భక్తులకు అన్నదానం ప్రసాదం పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. స్వామి అనుగ్రహంతో శాంతి ఆరోగ్యం సౌఖ్యం కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలిపారు. అమీన్పూర్ పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మణికంఠుని వేడుకున్నట్టు ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు నాయకులు స్థానిక కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండలం తుర్కవడగామ గ్రామానికి చెందిన వినోద్ కి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 10,500 రూపాయల చెక్కును సోమవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ రాజప్ప తదితరులు పాల్గొన్నారు

# కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన బి ఆర్ టి యు రాష్ట్ర నాయకుడు



**జిన్నారం మేజర్ న్యూస్:**

ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మిక కుటుంబానికి రాష్ట్ర కార్మిక నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అండగా నిలిచారు. అమీన్పూర్ మండలంలోని సుల్తాన్పూర్ పార్క్ ఇండస్ట్రీ ఏరియాలో ఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో గత నెల రోజులుగా మాదారం కి చెందిన వెంకటేష్ అనే కార్మికుడు పనిచేస్తున్నాడు. కాగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పరిశ్రమ ఏజమాన్యం జెసిబి ట్యాంక్ లో డీజిల్ పోయడానికి జెసిబి బొక్కనలో ఎక్కించారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా బొక్కెన పైనుంచి కింద పడి వెంకటేష్ మెదడుకు తీవ్ర గాయమైంది. కార్మికులు వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. కాగా గాయం తీవ్రత ఎక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బేగంపేటలోని వెల్లే ఆసుపత్రికి వైద్యుల సూచన మేరకు తరలించారు. వెంకటేష్ ఆరోగ్య పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఎన్ని ఆసుపత్రులకు తెంపిన ఫలితం లేకుండా పోయింది. చివరగా మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి తీసుకువచ్చిన మూడు రోజుల్లోనే వెంకటేష్ మృతి చెందాడు. కుటుంబానికి జరిగిన అన్యాయంపై భార్య స్రవంతి పరిశ్రమ యాజమాన్యాన్ని నిలదీసిన ఎటువంటి లాభం లేకుండా పోయింది. తనకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర కార్మిక నాయకులు సమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ ను కలిసి వాపోయారు. కుటుంబానికి అండగా నిలుస్తూ బి ఆర్ టి యు నాయకులు రవి సింగ్ యాజమాన్యంతో చర్చించి నష్టపరిహారం ఆస్పత్రి ఖర్చులను బాధిత కుటుంబానికి అందించేలా ఒప్పందం కుదిరించారు. భార్యాబిడ్డలకు 6 లక్షల 50 వేల రూపాయలు నష్టపరిహారంతో పాటు ఆసుపత్రి ఖర్చులను కలిపి మొత్తం 9లక్షల 50 వేల రూపాయలను చెక్కు రూపంలో కార్మిక నాయకులు రవి సింగ్ పరిశ్రమ యాజమాన్యం తరఫున భార్యాబిడ్డలకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ ,తదితరులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామానికి చెందిన రామచంద్ర రెడ్డి ఆస్పత్రి వైద్యుత్ ఖర్చుల కొరకు సీఎంఆర్ చెక్కు 60,000 రూపాయల చెక్కు మరియు బెగారి విట్టమ్మ సీఎంఆర్ఎఫ్ చెక్కు 6,500 రూపాయల చెక్కును సోమవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, రాధ కిషన్ సెట్, రఘుపతి రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

సూర్య
మంగళవారం18 నవంబర్ 2025

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని దూదగోండ గ్రామంలోని షన్నూబి బశుమియా ఇందిరమ్మ ఇల్లు మరియు అదే గ్రామ పంచాయతీ చెందిన గట్టు లింగంపల్లి గ్రామంలోని శాంతబాయి రాజు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం దుదాగొండ గ్రామానికి చెందిన 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున అభివృద్ధి పనులను మరియు ఖేడ్ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నీ విడి కాంగ్రెస్ పార్టీలోకి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు గత కొద్ది రోజుల క్రితం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేయిల భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు అంత మెజార్టీని నవీన్ యాదవ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపించినారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు మరియు హౌసింగ్ అధికారులు దూదగొండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారూ



# ప్రజా కవి అందెశ్రీ సంస్మరణ సభ



**జిన్నారం మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత లోక కవి డాక్టర్ అందెశ్రీ మృతికి సంతాప సూచకంగా ఆయన సంస్మరణ సభను నగరంలోని రవీంద్ర భారతి లో సోమవారం నిర్వహించారు. కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ,కవి మొగిలి మాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో ఆయన ప్రజా కవి అందెశ్రీపై పద్య కవిత గానం చేసి ప్రతిభను చాటారు. కార్యక్రమంలో కవులు, సాహితీ అభిమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# పేదలకు సేవాభావంతో వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మియాపూర్ కు చెందిన సిటీ న్యూరో సెంటర్ నిర్వాహకులు సోమవారం భవాని శంకరా సాయి సన్నిధి ఆలయం ముందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యూరో సెంటర్ వైద్య నిపుణులు ఆయనకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వేణుపాల్ రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించేందుకు ముందుకు వచ్చిన వైద్య బృందాన్ని అభినందించారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాల ద్వారా మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవా భావంతో సేవలు అందిస్తున్న సెంటర్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా శిబిరంలో రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు. కార్యక్రమంలో సెంటర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సాయి, వైద్య సిబ్బంది, మాజీ ఎంపీటీసీ నాయుడు, స్థానికులు, ప్రజలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మెయిన్ వ్డాల్ వద్ద తొలగించిన రాళ్లు

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

**జిన్నారం మేజర్ న్యూస్:**

లబొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో గత వారం రోజుల క్రితం మిషన్ భగీరథ మెయిన్ వాల్ పై క్యాప్ అమర్చి రాళ్లు తీయకుండా విస్మరించిన మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం శీర్షిక న ఈనెల 14వ తారీకు నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన వార్తా కథనానికి మిషన్ భగీరథ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఈ మేరకు సోమవారం మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ ఆదేశాలతో వాటర్ సిబ్బంది మెయిన్ వాల్ పై రోడ్డు పక్కనే పెట్టిన రాళ్ళను తొలగించారు. రాళ్లు తొలగించడంతో ప్రయాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చేశారు. అధికారుల చర్యలకు మున్సిపల్ ప్రజలు వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై సిబ్బంది, రఘు, స్థానికులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహాపడిపూజ'లో పాల్గొన్న యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గురుస్వాముల ఆధ్వర్యంలో జరిగిన పడిపూజలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి కృప, చల్లని చూపు తప్పక ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖ:సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకు న్నట్లు తెలిపారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రవీణ్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్, ప్రసాద్, జైరాం, సాయి, నవీన్, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**జిన్నారం మేజర్ న్యూస్:**



అక్రమంగా తరలిస్తున్న 37 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బొల్లారం పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపారు... బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతి నగర్ నుంచి రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో 80 బస్తాల( 37 క్వింటాళ్ల )రేషన్ బియ్యాన్ని డీలర్ అలివేలమ్మ నుంచి కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు వీటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేవని గుర్తించారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని బొలెరో వాహనంపై, డ్రైవర్ రాజు, ఓనర్ జైపాల్ పై డిప్యూటీ తాసిల్దార్, సివిల్ సప్లై అధికారి అనిల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# పీఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం



**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ జర్నలిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు మండలంలోని పోల్కంపల్లి , ఖమ్మంపల్లి గ్రామాల శివారులో గల పీఎస్ఆర్ గార్డెన్ లో మండలంలోని జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయి కుమార్ , మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ లు పాల్గొని జర్నలిస్టులను సన్మానించి మాట్లాడారు. నిజాయితీతో కూడిన సమాచారాన్ని ప్రజలకు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో జర్నలిస్టులు ఎనలేని పాత్ర పోషిస్తున్నారన్నారు. అలాగే సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. అంతకు ముందు జర్నలిస్టులైన సాక్షి విఠల్, జనం సాక్షి మల్లేశం, ఈనాడు చోటు మియా, వార్త అంజయ్య, నమస్తే తెలంగాణ భుజంగం, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్మణ్, సూర్య ఇర్ఫాన్, దిశ ఆంజనేయులు, వెలుగు మల్లేశం, నవతెలంగాణ థామస్ నర్సింలు, మన తెలంగాణ సురేష్, ఎన్ఎస్ ఛానల్ నర్సింలు, శ్రీను, శణార్తి తెలంగాణ రాజు , విఆర్ఎస్ వీరేశంలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు పరిషరామ్ గౌడ్, బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్, నాయకులు బోడపల్లి రామకృష్ణ, గోపులారం బాగన్న, పిఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి మల్లేశం, నాయకులు బక్కన్న, జంషీద్, నవీన్ కుమార్, అప్సర్, రాజేందర్ జకుమార్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజ్ కోహీర్ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర





**కోహీర్, నవంబర్ 17:మేజర్ న్యూస్.**

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వీరశైవ లింగాయత్ సమాజ్ కోహీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పాదయాత్ర%-%వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. కోహీర్‌లోని శ్రీ వీరసంగయ్య మందిరం వద్ద భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన పాదయాత్ర, బేడంపేట్‌లోని శ్రీ రాచరాయ స్వామి దేవస్థానం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వీరశైవ జిల్లా సమాజం అధ్యక్షులు ఇప్పలపల్లి నర్సింలు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడు తు పెద్ద సంఖ్యలో మహిళలు పాదయాత్రలో పాల్గొన్న దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, మహిళల అంకితభావం సమాజంలో అందరి ప్రశంసలు అందుకుందని ఆయన తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజానికి చెందిన పెద్ద సంఖ్యలో బంధువులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జట్గొండ మహాదేవి జ్ఞాపకార్థంతో సిమెంట్ చేర్ల పంపిణీ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని మల్గి 6వ వార్డ్ మాజీ వార్డ్ సభ్యురాలు, దివంగత జట్గొండ మహాదేవి 8వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థంగా సోమవారం నాడు మండలంలోని ఆయా గ్రామాల చౌరస్తాలో గంగ్వార్ చౌరస్తా హద్నూర్ క్రాస్ రోడ్ , ముంగి చౌరస్తా మిర్జాపూర్( ఎన్ ) క్రాస్ రోడ్డు, న్యాల్కల్ మడివల్ చౌరస్తా, చినిగేపల్లి, ఇబ్రహీంపూర్ చౌరస్తా, చాల్కి చౌరస్తా, మల్గి చౌరస్తా లలో ఏర్పాటు సిమెంట్ చేర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాదేవి జ్ఞాపకార్థంగా ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఆయా గ్రామాల చౌరస్తాల వద్ద సేద తీరేందుకు సిమెంట్ చేర్లను ఏర్పాటు చేసినట్లు మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బడక రాజు , కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అభినందిస్తున్నారు.






# నూతన బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని దూదగొండ గ్రామనికి చెందిన విఠల్ రెడ్డి గ్రామంలో బోర్ వేయించడం జరిగింది కావున సోమవారం నూతన బోరును ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ని అభినందించారు తదనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల యొక్క సమస్యలను మరియు విద్యార్థులకు కావలసిన సదుపయోగాలను ఎమ్మెల్యే ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు అలాగే గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని జ్ఞాన్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, రాజు, బ్రహ్మానంద్ రెడ్డి ధన్ రాజ్ పాటిల్, శివకాంత్ తదితర ముఖ్య నాయకులు దుదగోండ గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# గ్రేస్ వృద్ధాశ్రమన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం సోమవారం నాడు గ్రేస్ వృద్ధాశ్రమన్ని, సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య గారు తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య , వృద్ధులు, గ్రేస్ వృద్ధాశ్రమమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌ను ముట్టడించిన దోమడుగు రైతులు

## కాలుష్యంపై పీసీబీ అధికారుల నిలదీత సమస్య పరిష్కారం వరకు ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరిక



**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం నుండి ఉద్రిక్తత నెలకొంది. గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన వందలాది మంది రైతులు, గ్రామ పరిసరాల్లో పెరుగుతున్న పారిశ్రామిక కాలుష్యంపై ఆగ్రహంతో కలెక్టరేట్‌ను ముట్టడించారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు చెరువుల్లో కలవడంతో నీరు పూర్తిగా గులాబీ రంగులోకి మారిపోయిందని రైతులు ఆరోపించారు. గత మూడు నెలలుగా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో చివరకు రోడ్డెక్కి ఆందోళన చేపట్టామని తెలిపారు.ధర్నా సమయంలో అక్కడికి చేరుకున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) జోనల్ అధికారి కుమార్‌ను గ్రామస్థులు నిలదీశారు."చెరువుల్లో నీటి జీవావరణం నాశనం అవుతోంది%ొ% పంటలకు నీరు పోయే పరిస్థితే లేదు%ొ% పిల్లలు కూడా ఈ నీటి వాసనతో ఇబ్బంది పడుతున్నారు. కానీ అధికారులు మాత్రం పరిశ్రమల మాట వింటున్నారు" అని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.పరిశ్రమలకు కొంతమంది రాజకీయ నాయకులు బహిరంగంగానే వత్తాసు పలుకుతున్నారని, అందుకే కాలుష్య నియంత్రణ చర్యలు ముందుకు సాగడం లేదని రైతులు మండిపడ్డారు. వ్యర్థాలను శుద్ధి చేసే ఇఎటీపీలను పరిశ్రమలు సరిగా నడపకపోవడం, రాత్రి వేళల్లో రహస్యంగా విడుదల చేస్తున్న రసాయనాల వల్లే చెరువులు గులాబీ రంగులోకి మారుతున్నాయని రైతులు ఆరోపించారు.తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కాలుష్య పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువుల శుద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.అధికారులు తక్షణ చర్యలు తీసుకోవకపోతే కలెక్టరేట్ వద్ద నిరవధిక ఆందోళనలకు సిద్ధమని రైతులు హెచ్చరించారు.

రైతుల ఆందోళనతో కలెక్టరేట్ పరిసరాల్లో ట్రాఫిక్ కూడా కొన్ని గంటలు నిలిచిపోయింది. పోలీసులు అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని నియంత్రించారు.గ్రామ ప్రజలకు నష్టం కలిగించే కాలుష్య పరిశ్రమలపై కఠిన చర్యలకు జిల్లా పాలన ముందుకు రావాలని ఆందోళనకారులు మరోసారి విజ్ఞప్తి చేశారు.



# కొండాపూర్ సమస్యలపై కలెక్టర్ తో సమావేశం

## గ్రామ అభివృద్ధికి 50 లక్షల నిధులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ హామీ



**కొండాపూర్ మేజర్ న్యూస్**

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో కొండాపూర్ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై సమగ్రంగా చర్చ జరిగింది. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ సమస్యలు, గ్రామంలోని పెండింగ్ అభివృద్ధి పనులు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి ఈ భేటీకి హాజరై గ్రామ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు.కొండాపూర్ గ్రామ అభివృద్ధి కోసం ?50 లక్షల రూపాయల అభివృద్ధి ప్రతిపాదనలు సమర్పించగా, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వై. ప్రభు, నరసింహారెడ్డి తెలిపారు.

# ప్రజావాణి ప్రజల సమస్యలకు వెంటనే స్పందన

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు, రైతులు తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. తహసీల్దార్ అశోక్ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు అర్జీలు స్వీకరించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా మండల ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాన్ని పొందేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతుల అండగా ప్రభుత్వం టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని తెర్పోల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పలు పథకాలను అంకితభావంతో అమలు చేస్తున్నదని తెలిపారు. రైతులకు MSP హామీ, కొనుగోలు కేంద్రాల విస్తరణ, రవాణా–గోదాం సౌకర్యాల బలోపేతం వంటి చర్యలు వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఇస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ MPTC నరసింహారెడ్డి, మండలం జనరల్ సెక్రటరీ నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, PACS చైర్మన్లు మాణిక్ రెడ్డి, రాంరెడ్డి, డైరెక్టర్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్, సునీల్, వినయ్, నాగేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# నేడే శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు అందరూ ఆహ్వానితులే బసన్న గారి అనురాధ బలరాం

**రాయికోడ్**

, అల్లాదుర్గం మండల కేంద్రమైన అల్లాదుర్గం గ్రామ బసన్న గారి బలరాం తన సొంత భూమిలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం గత రెండు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టడం జరిగింది మరియు అందులో భాగంగా నేడు అనగా మంగళవారం నాడు రెండవ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు బసన్న గారి అనురాధ బలరాం తెలిపారు మరియు ఈ యొక్క వార్షికోత్సవ వేడుకలో ప్రతి ఒక్కరు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు మరియు యొక్క కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరుగుతుందని బలరాం తెలిపారు జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానించిన బసన్న గారి కుటుంబం మరియు అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో బంధుమిత్రులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని బసన్న గారి బలరాం బసన్న గారి బాలకిషన్ కోరారు

సూర్య
www.suryaa.com
మంగళవారం18 నవంబర్ 2025

# ఈ నెల 21న దుబ్బాకలో జిల్లాస్థాయి యూనిటీ మార్చ్ నిర్వహణ




**దుబ్బాక మేజర్ న్యూస్:...**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకల్లో భాగంగా ఈనెల 21న దుబ్బాక పట్టణంలో జిల్లాస్థాయి ఐక్యత మార్చ్(పాదయాత్ర) నిర్వహించనున్నట్లు మై భారత్ జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. సోమవారం దుబ్బాక పురపాలక కార్యాలయంలో పుర మండల స్థాయి అధికారులు వివిధ పాఠశాలల కళాశాలల సిబ్బందితో కలిసి ఐక్యత పాదయాత్ర నిర్వహణ కార్యక్రమానికి సంబంధించి జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మై భారత్ సిద్దిపేట ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగే ఐక్యత పాదయాత్రకు వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తా నుంచి పురవీధుల గుండా గాంధీ విగ్రహం వరకు జరిగే ఐక్యత పాదయాత్ర కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు కాకుండా పుర అధికారులు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక కమిషనర్ రమేష్ కుమార్ ఎంపీడీవో భాస్కర శర్మ ఎంఈఓ ప్రభుదాస్ జిల్లా యువజన శాఖ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ రాజు ఆయా శాఖల అధికారులు పాఠశాల కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



పిల్లలు శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, చదువు నేర్పిన ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీయూపీఎస్)కు ప్రింటర్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సింగాభట్టు రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వరరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. పేద పిల్లల చదువు కోసం సహాయం చేయడంలో తాను ముందుంటానని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు సింగాపట్టు రామరాజు మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాల అవసరాలను గుర్తించి సేవా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. దాతలు అందించే సహకారా న్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవిందారం రవి, పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ యాదవ్, బాబు, బాలకిషన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మద్దూరు/మేజర్ న్యూస్....**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మహేందర్ సూచించారు. సోమవారం మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేందర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు అయినా తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని బయటి ఆహారాన్ని తీసుకోకూడదు అన్నారు. తాజా కూరగాయలు, పండ్లు, తీసుకోవాలన్నారు. ప్రధానంగా దోమలు ఈగల వల్ల టైఫాయిడ్ మలేరియా వంటి విష జ్వరాలు వస్తాయ్ అన్నారు. కాచి వడబోసిన నీటిని మాత్రమే తీసుకోవాలన్నారు. మూడు రోజుల కంటే ఎక్కువగా జ్వరంతో బాధపడే వాళ్ళు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై డాక్టర్ మహేందర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సూర్య ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ రఘు, ఏఎన్ఎం నిర్మల, పంచాయతీ కార్యదర్శి రజియా సుల్తానా, కారోబార్ బోయిని శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు బాబాయి, శిరీష,ల్యాబ్ అసిస్టెంట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు నిరసన....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన మట్టి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని సోమవారం పలువురు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా సుమారు 50 ఇండ్లకు పైగా ఉంటాయన్నారు. మట్టి రోడ్డు వర్షాలకు కోతకు గురై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఆ గుంతల్లో పడి పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. రాత్రి వేళలో సదరు రోడ్డుపై నడవలేని దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతకు గురైన మట్టి రోడ్డు స్థానంలో సీసీ రోడ్డు తో పాటు అండర్ డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తులు అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. గ్రామంలో అంతర్గత రోడ్లు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సీసీ సీసీ రోడ్లు నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆ పరిసర ప్రాంతానికి వచ్చి రోడ్డు పరిస్థితులను పరిశీలించారు. గ్రామపంచాయతీలో ఎలాంటి నిధులు లేవని తాత్కాలికంగా మట్టి పోసి రోడ్డుపై జనాలు నడిచే విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు తమ నిరసనలు విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# నేడే యువజన కళా ఉత్సవాలు .....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**

జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో నేడు ఉదయం 11 గంటలకు యువజన కళా ఉత్సవాలు కార్యక్రమం ప్రారంభం అవుతాయని క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు అనధికారులు తో పాటు సుమారు జిల్లాలోని 400 మంది కళాకారులు హాజరుకానున్నట్లు తెలిపారు. పోటీలు వ్యక్తిగత విభాగాలతో పాటు సామూహిక అంశాలలో నిర్వహించ నున్నట్లు, 15 సంవత్సరం నుండి 29 సంవత్సరాలలోపు వారై ఉండాలని ఆయన అన్నారు, ఆసక్తి గల ఔత్సాహిక కళాకారులు నేరుగా విపంచికళా నిలయం లో జరిగే కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.. పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారిని అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన తెలిపారు..పోటీలలో పాల్గొనే కళాకారులకు ఉచిత భోజన వసతి కల్పించబడునని తెలిపారు.. కాగా పోటీల ప్రారంభకులుగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు వ్యవహరించగా బహుమతి ప్రదర్శన కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తో పాటు రాజకీయ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు తదితరులు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు...

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ ఎస్సై నిరేష్ , చేర్యాల ఎస్సై నవీన్



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి , త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలపై గజ్వేల్ ట్రాఫిక్ ఎస్సై నిరేష్ , చేర్యాల ఎస్సై నవీన్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్సై నిరేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వాహన యజమానులు సరదాల కోసం పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుందని తెలిపారు. సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని, అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా చేర్యాల ఎస్సై నవీన్ మాట్లాడుతూ కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ ఎస్సై నిరేష్ ,చేర్యాల ఎస్సై నవీన్, సిబ్బంది , కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# టెట్ నుండి ఉపాధ్యాయులను మినయించాలి



**కొండపాక మేజర్ న్యూస్...**

టి పి టి ఎఫ్‌విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా టిపిటిఎఫ్ కొండపాక మండల శాఖ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం సేకరించారు బీఈడీ టిటిసి చేసిన తర్వాత డీఎస్సీలో పాసై అనేక సంవత్సరాలు గడిచిన తర్వాత టెట్ రాయడం అనేది సరైన విధానం కాదు దాని నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి . విద్యారంగా సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను పక్క తోవ పట్టించడానికి ప్రభుత్వాలు టెట్ తీసుకొస్తున్నాయి. ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలలో ఎలాంటి మార్పులు కనిపించడం లేదు అనేక వ్యత్యాసాలతో పలు యాజమాన్యాలలో వివిధ నామాలతో చలామణి అవుతున్నా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలన్నిటిని ఒకే గొడుగు కిందికి చేర్చి కామన్ స్కూల్ విధానం శాస్త్రీయ విద్యా విధానం కొరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని రాష్ట్ర కౌన్సిలర్ కే రామస్వామి అన్నారు. ఐదు డీఏ లు పెండింగ్ లో ఉన్నాయి పి ఆర్ సి ని వెంటనే అమలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంలో పాత ప్రభుత్వాలు చేసిన విధ్వంసాలను సరి చేయవలసింది పోయి కొత్త ప్రభుత్వం మరిన్ని కొత్త సమస్యలను కొని తెచ్చిపెడుతుంది. పాఠశాలల ను పర్యవేక్షణ చేయడానికి ఉపాధ్యాయ బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారి పోయే ప్రమాదం ఉంది కావున వాటిని వెంటనే రద్దు చేయాలని రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు ఎస్ కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుబ్బారాములు మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కనకయ్య నాయకులు రామచంద్రం ఆంజనేయులు శంకర్ యాదగిరి వెంకటయ్య పాల్గొన్నారు






# నేర రహిత సమాజం కోసం పౌరులు సహకరించాలి

**పోలీస్ కమీషనర్.....విజయ్ కుమార్..**



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**

ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించే లక్ష్యంతో “పోలీస్ కమీషనర్ తో ఫోన్-ఇన్” కార్యక్రమం వారంలో ఒకరోజు నిర్వహించడం జరుగుతుందని సిపి సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు, ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగా కమిషనర్ తో మాట్లాడవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు చరవాణి నెంబర్ 8712667100, 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించవచ్చునని చెప్పారు. ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. పౌరులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరారు. అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేర రహిత సమాజం కోసం పౌరులందరూ సహకరించాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.

**చేర్యాల మేజర్ న్యూస్ ...**



సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20 వరకు జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. ప్రణీత బుక్స్ ఎగ్జిబిషన్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ లైబ్రరీ వనరులను విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత విద్యావంతులు కావాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించి కళాశాలకు సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని, అదేవిధంగా బాధ్యతాయుతమైన ఉన్నత పౌరులుగా జీవించాలని ఆమె విద్యార్థులకు కోరారు .కాలేజీ లైబ్రరీలో గ్రూప్ గ్రూప్ -2,గ్రూప్ 4, కాంపిటేటివ్,పాఠ్యపుస్తకాల తో పాటు పర్సనాలిటీ డెవలప్మెంట్ పుస్తకాలు , చదవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి మనిషి ఉన్నత చదువులు చదివి ఉన్నత పౌరులుగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం దేశం అభివృద్ధి చెందుతుంది అని ఆమె విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జ్ రజిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గంగయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు , కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తల్లి చెరుకు విజయమ్మ...

**దుబ్బాక / అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్...**

అక్బర్ పేట-భూంపల్లి మండలం లోని శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దుబ్బాక నియోజకవర్గం ప్రజలు, పాడి పంటలతో,సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని ప్రార్థించారు.. వారితో పాటు శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర ఆలయ కమిటీ దేవస్థాన చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి.. పాల్గొన్నారు.

## స్కాన్ అండ్ షేర్ ఏ బి డి ఎం టోకెన్ ఎంట్రీ చేయడములో...

# తెలంగాణ రాష్ట్రము లో మొదటి స్థానములో దుబ్బాక ప్రభుత్వ హాస్పిటల్..



**దుబ్బాక మేజర్ న్యూస్:...**
ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రోగుల యొక్క ఫోన్ ద్వారా వారియొక్క వివరాలను పొందుపరిచి హాస్పిటల్లో ఓపీ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన స్కానర్ ను అప్లోడ్ చేయడం ద్వారా తోకేన్ నెంబర్ రావటం జరుగుతుందన్నారు. అ టోకెన్ నెంబర్ సిస్టం లో ఎంట్రీ చేయటం వలన పేషెంట్ కు వీలు అయినంత తొందరగా ఓపీ స్లిప్ ఇవ్వటం జరుగుతుందన్నారు. దీని వలన పేషెంట్ లైన్ కట్టవలసిన అవసరం లేదు వారి యొక్క పూర్తి సమాచారాన్ని వారి ఫోన్ లోనే చూసుకునే అవకాశం ఉంటుందని అదేవిధముగా మరొక హాస్పిటల్ వెళ్ళినప్పుడు కూడా సి అర్ నెంబర్ ద్వారా వారి యొక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకునే అవకాశము ఉంటుందని తెలిపారు. ఈ సమాచారాన్ని స్కాన్ అండ్ షేర్ చేయడములో మన హాస్పత్రి మొదటి స్థానములో ఉన్నందుకు చాల గర్వాంగా ఉందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు. ప్రధాన ప్రయోజనాలు అడ్వాంటేజ్ పడిగాపులు తగ్గుతాయి. మాన్యువల్ పేపర్వర్క్ పొడవైన క్యూలలో నిలబడాల్సిన అవసరాన్ని తొలగిస్తుందన్నారు. తద్వారా ఆసుపత్రి సందర్శన సమయంలో సమయం ఆదా అవుతుందని తెలిపారు.కాగిత రహిత రికార్డులు ఆరోగ్య రికార్డులను ఎప్పుడైనా ఎక్కడైనా యాక్సెస్ చేసుకునే వెసులుబాటును అందిస్తుందన్నారు. రికార్డులు పోగొట్టుకునే సమస్య ఉండదన్నారు.మెరుగైన సంరక్షణ వైద్యులు రోగి యొక్క పూర్తి ఆరోగ్య చరిత్రను తక్షణమే యాక్సెస్ చేయగలరు, ఇది మరింత సమర్థవంతమైన ఖచ్చితమైన చికిత్సకు సహాయపడుతుందని తెలిపారు.రోగి నియంత్రణ రోగులు తమ ఆరోగ్య రికార్డులపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటారు ఎవరితో ఎప్పుడు సమాచారాన్ని పంచుకోవాలనే దానిపై సమ్మతిని తెలియజేయవచ్చు.డేటా ఖచ్చితత్వం రోగి వివరాలను నేరుగా ఏ బి ఎచ్ ఏ ప్రొఫైల్ నుండి పొందడం వలన నమోదు సమయంలో అసంపూర్ణ లేదా తప్పు డేటా నమోదు అయ్యే అవకాశాలు తగ్గుతాయన్నారు.ఆసుపత్రి సిబ్బంది ని అయన అభినందిచారు.

# తిన్నింటి వాసాలు లెక్కపెట్టే విధంగా మాట్లాడడం సమంజసం కాదు.

**గజ్వేల్ మేజర్ న్యూస్.**
గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ విలేకర్ తో మాట్లాడుతూ.
కవిత కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బీటింగా మారిందన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత టిఆర్ఎస్ పార్టీ నేతలైన హరీష్ రావు పై మరియు కేటీఆర్ పై చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు తెలంగాణ ఉద్యమనేతో కేసీఆర్ కుటుంబం నుండి కవితమ్మ ఉంది కాబట్టి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ పార్టీ ఆమెకు గౌరవప్రదమైన పదవులు ఇచ్చి



గౌరవించిందన్నారు కానీ నేడు ఆమె చేస్తున్న రాజకీయాలను ( ఎ ́ జ ల ు అనవ్యాంచుకుంటున్నారని తెలిపారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకులను పొందడానికి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి మెప్పు పొందడానికి బిఆర్ఎస్ పార్టీపై హరీష్ రావు పై చేస్తున్న వ్యాకలను తీవ్రంగా ఖండించ రూతిన్న ఇంటి వాసాలు లెక్క పెట్టే విధంగా కవిత విధానం ఉందని మండిపడ్డారు హైడ్రా పేరుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 40,000 కోట్లు దోచుకున్నారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై నిలదీయడం చేతకాక కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులు చేస్తున్న అవినీతి అక్రమాలపై పోరాడకుండా మరియు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీయడం చేతకాక తన రాజకీయాలబ్దికోసం కాంగ్రెస్ బిజెపి పార్టీలతో కుమ్మక్కై ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీపై టిఆర్ఎస్ నేతలు హరీష్ రావు పై పసలేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీరు చేస్తున్న రాజకీయాలను గమనిస్తున్నారని మీకు గుణపాఠం చెబుతారని తెలిపారుకాంగ్రెస్ బిజెపి నాయకుల ముప్పు కోసం సంత కుటుంబ సభ్యులపై బురద జల్లడం చాలా దారుణమని తెలిపారు సామాజిక రుగ్మత కలిగిన వారు సమాజవ సేవ కోసం పరితపించేవారు ఇలాంటి వ్యాఖ్యలు చేయాలని తెలిపారు అది కవిత విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత మిషన్ కాకతీయ , మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 24 గంటల్లో ఉచిత కరెంట్ రైతుబంధు లాంటి ఎన్నో పథకాలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు కవిత చేయడం చాలా సిగ్గుచేటు అని తెలిపారు కవిత మీరు రాజకీయంగా ఎదగాలంటే సొంత పార్టీ పెట్టుకుని ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల మన్నలతో ఎదగాలన్నారు కానీ గమనిస్తున్నారని మీరు చేస్తున్న వ్యాఖ్యలపై చీకోడుతున్నారని తెలిపారు.

## బస్టాండ్ అడ్డుగా ఉన్నచిరు వ్యాపారులను తొలగించిన పోలీసులు

**కొండపాక మేజర్ న్యూస్...**



మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై కొమురవెల్లి కామన్ వద్ద బస్టాండ్ ఏర్పడకుండా చిరు వ్యాపారులు అడ్డు ఉండడంతో వారిని తొలగించినట్లు కుకునూర్పల్లి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు చిరు వ్యాపారులను బస్టాండ్ వద్ద అడ్డు ఉండవద్దని మీ వల్ల ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయనివ్యాపారులతో మాట్లాడితోగుట సిఐ లతీఫ్ తో కలిసి తొలగించారు బస్టాండ్ చుట్టూ తోపుడుబండ్లు పెట్టుకొని రకరకాల వ్యాపారం చేస్తున్న వారిని అడ్డు తొలగించి ప్రయాణికులకు వాహనదారులకు ప్రయాణం సాఫీగా సాగే విధంగా బస్టాండ్ ముందు డోజర్ సహాయంతో సదులు చేశారు విషయంపై స్థానిక ప్రజలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు

## విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
పిల్లలు శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, చదువు నేర్పిన ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీయూపీఎస్)కు ప్రింటర్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సింగాభట్టు రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వరరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. పేద పిల్లల చదువు కోసం సహాయం చేయడంలో తాను ముందుంటానని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు సింగాపట్టు రామరాజు మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాల అవసరాలను గుర్తించి సేవా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. దాతలు అందించే సహకారా న్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవిందారం రవి, పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ యాదవ్, బాబు, బాలకిషన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస పూజలు..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**
. కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పోలు ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో.. గొట్టిముక్కుల ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో.. గురుపాదు గుట్ట ఆలయంలో .. ఆయా దేవాలయాలలో సైతం భక్తులు కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కార్తిక చివరి సోమవారం కావడంతో ఉదయం నుండి కొప్పూరు ఉమా సంగమేశ్వర ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని స్వామివారికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు..

# పేద ప్రజల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి..

## బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే....



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పేద ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటునందిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చీకోడ్, నాగ్సన్ పల్లి గ్రామాల్లో పశు వైద్యశాలలనుప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని యూసు ఫ్ పేట గ్రామానికి చెందిన మాస్కారి లక్ష్మయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్ఓసి కాపీనీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రత్యేక చొరవతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం మాస్కారి లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు సోమవారం కాపీనీ అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించి కృషి చేస్తానని ఎమ్మెల్యే రోహిత్ పేర్కొన్నారు. లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గుర్రై అప్పుల పాలు కావద్దని, ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, ఆరేపల్లి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ గృహాలను పరిశీలించిన అధికారులు..



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

. పెద్ద శంకరంపేట పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహాలను గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఈ ఈ ప్రసన్న సోమవారం పరిశీలించారు.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లో అర్హులైన వారు నివసిస్తున్నారా లేదా అని పరిశీలించడంతోపాటు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఇంకా ఏమైనా డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఖాళీగా ఉన్నాయా లేదా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ అలీ.. పి ఆర్ ఏ ఈ వెంకట్ తదితరులు ఉన్నారు...

# పేటలో అయ్యప్ప మాలధారన వేసిన స్వాములు..

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట లో వేణుగోపాలస్వామి ఆలయంలో గురు స్వామి రామచంద్ర చారి స్వామి ఆధ్వర్యంలో సోమవారం పలువురు స్వాములు అయ్యప్ప మాలధారణ ధరించారు.. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి కఠిన దీక్ష చేసిన అనంతరం శబరిమలై వెళ్లి స్వామివారిని దర్శించుకుందామని గురు స్వామి వివరించారు.. అయ్యప్ప మాల దీక్ష ధారణ ధరించడం వల్ల మానసిక ప్రశాంతత.. ఆధ్యాత్మిక త తదితర మంచి ఉపయోగాలు ఉంటాయని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో స్వాములు సురేంద్ర .. సాయిరాం.. నవీన్ శ్రీనివాస్ తదితర స్వాములు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గుర్రం మచ్చేందర్

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట్ మండలం పరామర్శించినకోల్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహాన్ని దర్శించి నివాళులు అర్పించిన GMR ఫౌండేషన్ చైర్మన్ BRS పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ గారు వారితోపాటు కృష్ణాపూర్ తాజా మాజీ MPTC అంజయ్యా సాగర్,అలీఖాన్పల్లి తాజా మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్,జావేద్ చంద్రకాంత్,రాజు కుమార్ ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**



కొల్చారం మండలం పైతర గ్రామ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి నాపై వచ్చిన పుకార్లు నమ్మవద్దు కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ లోకి మారినట్టు వచ్చిన కొన్ని పుకార్లు సరికావని ఒక ప్రకటనలో తెలిపారు రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు ఫ్రీ బస్ ఫ్రీ కరెంట్ వల్ల ఎంతోమంది పేద ప్రజలు సంతోషాలు వ్యక్తం చేస్తున్నారు నర్సాపూర్ కాంసెన్సీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఏవైనా ప్రజలకు ఇబ్బందులు ఉంటే సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు నిత్యం ప్రజల్లో ఉంటూ నర్సాపూర్ కాంసెన్సీ ప్రజల మేలుకోరే ఆవుల రాజిరెడ్డి కి ఎప్పుడు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ మండలంలో బలపరిచే కార్యక్రమంలో ఎప్పుడు ముందుంటానని మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం..

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామం లో సోమవారం కాంగ్రెస్ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు అందించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత మెగా వైద్య శిబిరాలే కాకుండా చనిపోయిన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ నిరుపేద వధువు వివాహాలకు పుస్తెమట్టెలను అందిస్తూ అండగా నిలుస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల స్వామి ఆలయ డైరెక్టర్లు బాజా రమేష్, బొమ్మెన మల్లేశం, కరోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని ఖాసింపూర్ గ్రామానికి చెందిన కుంట బాలో మరణించడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, తక్షణ సహాయం కింద స్థానిక నాయకుల ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి నారాగౌడ్, జీడి చిన్న నారా గౌడ్,ఒజ్జ కనకరాజు,కుంట నర్సింలు, దుబ్బులనర్సింలు,రేగుల సత్తి, పల్లె కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండగగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట మున్సిపాలిటీలో పాండవుల చెరువు కట్టపై కొలువై ఉన్న శ్రీ శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో కార్తీక మాస సందర్భంగా కార్తీక మాసంలో విశిష్టమైన చివరి సోమవారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కూర్మాచలం సత్యనారాయణ, కూర్మాచలం వెంకటరాఘవ, కూర్మాచలం శ్రీనివాస ఆచార్యుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి నామస్మరణలతో శ్రీ శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం మారు మ్రోగింది.



ఈ సందర్భంగా వేద పండితులు కార్తీక మాస విశిష్టత సత్యయుగంలో ప్రారంభమైన సత్యనారాయణ స్వామి వ్రత మహత్యం నేటి కలియుగంలో ప్రజలు సత్య నారాయణ వ్రతం ఆచరిస్తే కలిగే ఫలితాలను కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. భక్తులలో ఆధ్యాత్మిక సనాతన హిందూ ధర్మం గురించి తెలియజేశారు. ఈ సత్యనారాయణ సామూహిక వ్రతాలను ఉదయం 11 గంటలకు ప్రారంభించి వ్రతాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాత కన్నాపురం విఠల్ గౌడ్ సరస్వతి దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతాలను పురస్కరించుకొని వ్రతాలలో పాల్గొన్న దంపతులకు వ్రతాల సందర్భంగా హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# క్షేత్రస్థాయి పర్యటనలో ఒకేషనల్ విద్యార్థులు

## చదువుతోపాటు అన్ జాబ్ శిక్షణ....
## రెండు నెలలపాటు పలు అంశాలపై అవగాహన...
## ఆన్ జాబ్ శిక్షణతో ఎంతో అనుభూతి....
## వివిధ ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల శిక్షణ.....



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఒకేషనల్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో వివిధ అంశాలపై శిక్షణ పొందుతున్నారు. కళాశాలలో ఒకేషనల్ విభాగం చదువుతున్న ఎలక్ట్రికల్ అకౌంటెంట్ టాక్సేషన్ ఆఫీస్, అసిస్టెంట్ షీప్ కోర్సులు చదువుతున్నా మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చదువుతోపాటు క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా శిక్షణ పొందుతున్నారు .తరగతి గదుల్లో నేర్చుకున్న విద్యా బోధన కంటే క్షేత్రస్థాయి పర్యటనలో నేర్చుకున్న అంశాలు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వృత్తివిద్య కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఆన్ జాబ్ శిక్షణ ఇస్తున్నారు .ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ డిసెంబర్ రెండు నెలల పాటు ఆయా కోర్సులకు సంబంధించిన పలు విభాగాలలో క్షేత్రస్థాయిలో శిక్షణ పొందాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కళాశాలకు చెందిన ఒకేషనల్ ఎలక్ట్రికల్ విద్యార్థులు రామాయంపేట పట్టణంతో పాటు కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండల కేంద్రంలో గల మోటార్ వైండింగ్ షాపులలో శిక్షణ పొందుతున్నారు. అంతేకాకుండా విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఆపరేటర్ నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకుంటున్నారు. అకౌంటెంట్ టాక్సేషన్ తో పాటు ఆఫీస్ అసిస్టెంట్ షీప్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు వాణిజ్య వ్యాపారాలకు సంబంధించిన విభాగాలలో శిక్షణ పొందుతున్నారు. ప్రభుత్వ రంగమైన వివిధ బ్యాంకులలో వారు బ్యాంకు పనితీరుపై అవగాహన కల్పించుకుంటున్నారు. ఖాతాదారులకు బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను బ్యాంకు సిబ్బంది విద్యార్థులకు వివరిస్తున్నారు. ఇంటర్మీడియట్లో రెండు సంవత్సరాల ఒకేషనల్ కోర్స్ చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు ,రంగాలలో ఉపాధి అవకాశాలు అధిక సంఖ్యలో ఉంటున్నాయి. వారు చదివిన కోర్సుకు అనుగుణంగా పలు రంగాలలో విద్యార్థులు స్థిరపడుతున్నారు. కళాశాలలో నేర్చుకున్న విద్యా బోధన కంటే క్షేత్రస్థాయిలో ఆన్ జాబ్ శిక్షణ ద్వారా తమకు ఎంతో అనుభూతి వస్తుందని విద్యార్థులు అంటున్నారు .ప్రైవేట్ రంగాల్లో తాము ఉద్యోగ అవకాశాలు పొందడమే కాకుండా స్వయం ఉపాధి పొందే విధంగా తాము శిక్షణ పొందుతున్నామని విద్యార్థులు చెబుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తివిద్య కోర్సులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుంది .తక్కువ సమయంలోనే విద్యార్థులు ఏదో ఒక రంగంలో స్థిరపడాలన్న ఉద్దేశంతో ఇంటర్మీడియట్ స్థాయిలో పలు రకాల వృత్తివిద్య కోర్సులను ప్రవేశపెట్టింది .ఆయా కోర్సులలో విద్యార్థులు చేరి క్రమశిక్షణతో చదువుకుంటూ క్షేత్రస్థాయి పర్యటనలో శిక్షణ పొంది ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సంపాదించి స్థిరపడుతున్నారు. రోజురోజుకు వృత్తి విద్య కోర్సుకు పెరుగుతుంది. ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ప్రస్తుతం వృత్తివిద్య కోర్సులు కొనసాగుతున్నాయి. విద్యార్థులు వారి నైపుణ్యతను బట్టి ఆయా కోర్సులలో చేరి భవిష్యత్తులో స్థిరపడుతున్నారు



## ఆన్ జాబ్ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగం.....

**హిమ జ్యోతి ప్రిన్సిపాల్ రామాయంపేట**



కళాశాలలో ఒకేషనల్ కోర్స్ చదువుతున్న విద్యార్థులకు ఆన్ జాబ్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది. తరగతి గదుల్లో నేర్చుకున్న విద్యా బోధన కంటే క్షేత్రస్థాయిలో పొందిన శిక్షణ ద్వారా వారి నైపుణ్యత పెరుగుతుంది. ప్రభుత్వం ఒకేషనల్ విద్యార్థులకు రెండు నెలల పాటు ఆయా కోర్సులకు సంబంధించిన విభాగాలలో శిక్షణ పొందాలని నిబంధనలు పెట్టింది .దీంట్లో భాగంగా తమ కళాశాలలో చదువుతున్న ఒకేషనల్ విద్యార్థులు రెండు నెలల పాటు ఆయా విభాగాలకు సంబంధించి శిక్షణ తీసుకుంటున్నారు .వాటి ద్వారా వారికి ఎంతో నైపుణ్యత వస్తుంది. స్వయం ఉపాధితో పాటు ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వృత్తివిద్య కోర్సులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుంది.

# హరీష్ రావు పద్మాదేవేందర్ రెడ్డి లపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు.

**రామాయంపేట మేజర్ న్యూస్**



మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు,కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదని మెదక్ బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్, ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ భిక్షతోనే ఎంపీగా ఎమ్మెల్సీగా ఎన్నికై బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం ఎంతవరకు సమంజసం అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని. కెసిఆర్ కూతురు అని నిజామాబాద్ ప్రజలు ఎంపీగా గెలిపించారే కానీ! కెసిఆర్ పేరు లేకుండా పోటీ చేసి గెలుపొందే సత్తా మీకు ఉందని వారు సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి కుడి భుజంలా ఉంటున్న హరీష్ రావును, అలాగే పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని నడిపిస్తున్న కేటీఆర్ ను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. అలాగే పార్టీ స్థాపించినప్పటి నుండి జెడ్పిటిసి స్థాయి నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది డిప్యూటీ స్పీకర్ గా సేవలందించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు. ఆమె 3 పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించింది. అలాగే నిజామాబాదులో మీరు ప్రాతినిధ్యం వహించినటువంటి పార్లమెంటు స్థానానికి సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన మీరు మాత్రం భారీ తేడాతో ఓడిపోవడం మీ అవినీతి పనులకు పరాకాష్ట కాదా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తిరిగి ప్రెస్ మీట్ లు పెట్టడమే కాకుండా దమ్ము ధైర్యం ఉంటే నిజామాబాద్ లో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నంద్యాల బాల్ రెడ్డి ఉన్నారు.

# సర్వీస్ రోడ్ నిర్మాణం కొరకై ఎమ్మార్వోకి వినతి పత్రం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సోమవారం భారతీయ జనతా పార్టీ సదాశివపేట మండల పార్టీ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలో గల సర్వీస్ రోడ్ నిర్మించాలని కలెక్టర్ గారికి మరియు స్థానిక తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షుడు కరణం ఆదిత్య మాట్లాడుతూ 2018 లోనే ఆర్డర్స్ వచ్చిన ఇప్పుడి వరకు కూడా సమస్య పరిష్కరించాకుండా స్థానిక కాంగ్రెస్ మరియు బి ఆర్ స్ నాయకులకు కొమ్ము కాస్తూ ఇప్పటి వరకు అధికారులు చర్య తీసుకోలేదు. ఇప్పటికైనా 15 రోజులలో ఈ సమస్య పరిష్కరించాలని లేదంటే జాతీయ రహదారిను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామస్థులు సత్యనారాయణ గౌడ్, మహేష్ గౌడ్ జిల్లా నాయకులు అంబదాస్, ప్యాలారం జగన్నాథ్ రెడ్డి, జంజీరాల విజయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు నామ హరిష్, ఉక్కిస భరత్ యాదవ్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, విఠల్, రమేష్, శ్రీకాంత్, కాశీనాథ్, ప్రశాంత్, లక్ష్మణ్, నాగరాజు, సుభాష్ , దుర్గరాజ్, యం.ప్రశాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీకృష్ణ , నర్సింలు,చంద్రశేఖర్, అరవింద్, రవి, సాకేత్, స్నేహిత్, సాయిచరణ్ , కె అనిల్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలు పరిష్కరించాలి

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**

సీసీఐలో పత్తి కొనుగోళ్ల విషయంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రమైన పరిధిలోని పోల్కంపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల శివారులోని పీఎస్ఆర్ గార్డెన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ఎన్నడు లేని విధంగా ఈసారి కొత్తగా సీసీఐ తీసుకవచ్చిన కపాస్ యాప్ తో రైతులు పడరాని పాట్లుపడుతున్నారన్నారు. అలాగే ఎల్ 1, ఎల్2, ఎల్ 3 అంటూ కొత్త నిబంధనలు పెట్టి రైతులకు ఇబ్బందులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సీసీఐ కొనుగోళ్లలలో ఎకరాకు 12క్వింటాళ్ల చొప్పున కొనుగోళ్లు చేస్తే.. కొత్తగా తీసుకవచ్చిన కపాస్ యాప్ తో ఎకరాకు 7క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కపాస్ యాప్ ను తొలగించి పాత పద్ధతి ద్వారా పత్తి కొనుగోళ్లను చేపట్టి రైతులకు ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు బంధు మండల అధ్యక్షుడు పరుశరాం గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్, నాయకులురామక్రిష్ణ, బక్కన్న, బాగయ్య, జంషీద్, నవీన్, అప్సర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మెయిన్ వాల్ వద్ద తొలగించిన రాళ్లు



## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో గత వారం రోజుల క్రితం మిషన్ భగీరథ మెయిన్ వాల్ పై క్యాప్ అమర్చి రాళ్లు తీయకుండా విస్మరించిన మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం శీర్షిక న ఈనెల 14వ తారీకు నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన వార్తా కథనానికి మిషన్ భగీరథ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఈ మేరకు సోమవారం మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ ఆదేశాలతో వాటర్ సిబ్బంది మెయిన్ వాల్ పై రోడ్డు పక్కనే పెట్టిన రాళ్ళను తొలగించారు. రాళ్లు తొలగించడంతో ప్రయాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చేశారు. అధికారుల చర్యలకు మున్సిపల్ ప్రజలు వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై సిబ్బంది, రఘు, స్థానికులు పాల్గొన్నారు.